# Pongiporalenu Sanga Ganga

Singer: Vijaya Vipanchi

## TELUGU

పొంగి పొరలెను సంఘగంగా
పుడమి భారతి కణకణమ్మును పరమపావన మొనర్చంగా
పొంగి పొరలెను సంఘగంగా

ఉద్గమించెను పూజ్య కేశవ హృదయ కుహరములందు గంగా
ఉరకలెత్తెను భరత జాతిని పరమవైభవ మొనర్చంగా
కోట్ల హైందవ మానసమ్ములు మోక్షదాతగ తలచి కొలువగ
||పొంగి పొరలెను సంఘగంగా||

మాధవుడె జహ్నువుగ నిలిచి మార్గమును సుగమమ్ము చేసెను
బాధలెన్నో దాటి జాహ్నవి భారతిని నలు దిశల ప్రాకెను
బీడు వారిన హృదయ సీమల హైందవపు నవ ఝురుల నింపెను
||పొంగి పొరలెను సంఘగంగా||

మధుకరుడె రథసారథాయెను మాటలే మంత్రమ్ములాయెను
జాతి జీవన క్షేత్రముల నవ జవము జీవము నింపి సాగెను
వెలసె శతశత తీర్థ స్థలములు వెలిగె భారతమాత కన్నులు
||పొంగి పొరలెను సంఘగంగా||

సాగరమె గమ్యమ్ము కాగా సాధనా పథమందు సాగెను
సర్వవ్యాపి సర్వస్పర్శి సంఘటనె లక్ష్యముగ నురికెను
రాష్ట్ర పురుషుని కరములందున అమృత భాండము సంఘగంగా
||పొంగి పొరలెను సంఘగంగా||

Generated by Vijayavipanchi